# మిడ్‌నైట్ ఛానెల్

**అప్పటికి పది నిమిషాల నుండి భర్తను గమనిస్తోంది ప్రమీల. ఎందుకో అనీజీగా ఫీలవుతున్నాడు. పైగా ఎన్నడూ లేనిది వ్యర్థంగా నిట్టూర్పులు విడవడం, తల అసహనంగా విదిలించడం చేస్తున్నాడు. శరీరమంతా చెమటతో బాగా తడిసి పోయింది. ఫ్యాన్ ఫుల్‌స్పీడ్‌లో తిరుగుతోంది. పైగా చలి కాలం. అయినా స్నానం చేసి తుడుచుకోనట్టుంది – అతని శరీరం.**

అతన్ని ఆ పరిస్థితిలో పలకరించటానికి మనస్కరించలేదామెకు. అతను మానసికంగా బాధపడ్తున్నట్టు



గ్రహించింది. కారణం అడగాలనుకుంది. కాని అది సమయం కాదని ఊరుకుండిపోయింది.

కృష్ణమోహన్ మళ్ళీ అసహనంగా, దీర్ఘంగా నిట్టూర్చి లుంగీ చుట్టుకుని లేచి కుర్చీలో కూచున్నాడు. ఎటో శూన్యంలోకి చూస్తున్నాడు. భార్య వైపు చూడటానికి గిల్టీగా ఫీలవుతున్నాడు.

ప్రమీల దుస్తులు సరిచేసుకుని తనూ మంచం మీది నుంచి లేచింది. భర్తకి ఎదురుగా కుర్చీ సమీపంలో నిల్చుంది.

కృష్ణమోహన్ లేచి పోబోయాడు.

''ఫరవా లేదు, అలా కాసేపు విశ్రాంతిగా కూచోండి. మీ మనసెందుకో ఈ రోజు బావున్నట్టు లేదు...'' ఆగి, అతని కళ్ళలోకి చూసింది.

కృష్ణమోహన్‌కిది ఇబ్బందిగా ఉంది.

''ఆరోగ్యం బావుండలేదా? ఏదైనా ఆఫీసు సమస్యతో సతమతమవుతున్నారా?'' మెల్లిగా అడిగింది ప్రమీల.

తల అడ్డంగా తిప్పాడు కృష్ణమోహన్.

''ఈ రోజు పూర్తిగా రెస్టు తీసుకోండి. ఏదైనా సమస్య ఉంటే నాతో చెప్పండి. నేనూ మీతో పాలు పంచుకుంటాను. చేతనైతే ఏదైనా పరిష్కార మార్గం చెపుతాను'' లాలనగా అన్నది ప్రమీల. భర్త అలా వుండటం చూడలేకపోతోందామె.

''ప్లీజ్, నన్ను కాసేపు ఒంటరిగా వదిలేస్తావా?'' కృష్ణమోహన్ గొంతులో ఎన్నడూ ఎరగని కాఠిన్యం, చిరాకు ధ్వనించటంతో చిన్నబుచ్చుకుంది ప్రమీల. ఇక అతన్నేం ప్రశ్నించకుండా మంచం మీద కూలబడింది.

ఆ తర్వాత ఎప్పుడో నిద్రలోకి ఒరిగిపోయిన ప్రమీల ఎందుకో మెలకువ వచ్చి చూసింది.

పక్కన భర్తలేడు. కుర్చీ వైపు చూసింది. అందులోను లేడు. ఆమె గుండె ఝల్లుమన్నది. బాత్‌రూంలో చూసింది – లేడు!

తలుపు లోపల గడియపెట్టి లేదు. తెరచి వరండాలోకి వచ్చింది. కృష్ణమోహన్ వరండాలో అసహనంగా పచార్లు చేస్తున్నాడు. మధ్యమధ్య తనలో తాను ఏదో గొణుక్కుంటున్నాడు.

ప్రమీల మనసు ఆర్ద్రమై పోయింది. భర్త మానసికంగా ఎందుకో క్రుంగిపోతున్నాడు. పోనీ, కారణం తెలుసుకుందామంటే తన ప్రశ్నకు సమాధానం చెప్పటం లేదు సరికదా చిరాకు పడుతున్నాడు. రెండు రోజులుగా అతను తనతో పక్కమీద వ్యవహరిస్తున్న తీరులో మార్పు తను స్పష్టంగా గమనించింది. అదే ఈ విపరీత ప్రవర్తనకు కారణమా? ఏమో...! ఏ సంగతి నోరువిప్పి అతను చెప్పనిదే తనేం సలహా చెప్పగలదు?

ప్రమీల మౌనంగా లోనికొచ్చేసింది.

ooo


''మోహన్, నేనో విషయం అడుగుతాను. ఏమీ అనుకోవు కదూ!?'' భాస్కరమూర్తి అడిగాడు.

### పబ్లిసిటీలో కూడా 'బాద్‌షా'

ఆడియో రంగంలో పేరుపొందిన 'వీనస్ రికార్డ్స్ అండ్ టేప్స్ లిమిటెడ్' యాంగ్రీహీరో షారూక్ ఖాన్, ట్వింకిల్ ఖన్నాలతో 'బాద్ షా' సినిమా తీసింది. సినిమా పబ్లిసిటీ కోసం విభిన్న తరహా పంథాను చేపట్టి బాలీవుడ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. www.baadshah the film.com పేరుతో ఇప్పటికే ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడమేకాక బాద్‌షా లోగోతో రూపొందించిన టీషర్ట్స్, క్యాప్స్ విరివిగా పంచిపెట్టింది. దీనికితోడు సినిమా సూపర్ డీలక్స్ క్యాసెట్స్, కంపాక్ట్ డిస్కులు కొన్న వారికి హీరో, హీరోయిన్ తదితరుల ఫొటోలున్న 'ప్లేయింగ్ కార్డ్స్ సెట్' ఫ్రీగా ఇస్తున్నారు.


కృష్ణమోహన్ ఇబ్బందిగా నవ్వి ''ఏమిటది?'' అన్నాడు.

''నువ్వు నాలుగైదు రోజులుగా చాలా మూడీగా వుంటున్నావు. ఎప్పుడూ యాక్టివ్‌గా, నవ్వుతూ, తుళ్ళుతూ వుండే నువ్వు ఒక్కసారిగా గంభీరంగా మారిపోయావు. నీలో ఉత్సాహం, చురుకుదనం మచ్చుకైనా కనిపించడంలేదు. నువ్వేదో సమస్యతో బాధపడుతున్నావు. మానసికంగా కుంగిపోతున్నావు. కమాన్, నాతో చెప్పు, ఐ విల్ ట్రై మై లెవెల్ బెస్ట్!'' భాస్కరమూర్తి ఆప్యాయంగా అడిగాడు.



# పార్టీ ప్లస్

-చొల్లేటి అచ్చేరావు




కృష్ణమోహన్ సమాధానం చెప్పలేదు.

భాస్కరమూర్తి అతన్నే చూస్తున్నాడు. తనకు తెలిసి కృష్ణమోహన్‌కి ఆర్థికపరమైన సమస్యలేవీ లేవు. అతనికొచ్చే జీతం ఇంటి ఖర్చులకి దివ్యంగా సరిపోతుంది. ఇంకా ఆదా అవుతుంది కూడా. పోతే, పిల్లలతో సమస్యల్లేవు. ఇద్దరే పిల్లలు. కొడుక్కు మొన్ననే ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది. కూతురు ఇంటర్ చదువుతోంది. అందగత్తె, బుద్ధిమంతురాలు కూడా.

పోనీ భార్యనుంచి ఏమైనా సమస్యలున్నాయా అనుకోవటానికి వీల్లేదు. ఆమె అనుకూలవతి. ఈ వయసులో కూడా అందంగా వుంటుంది. కృష్ణమోహన్ గీచిన గీటుదాటదు. అతనంటే విపరీతమైన ప్రేమానురాగాలున్న ఇల్లాలు. వాళ్ళిద్దరిది అనుకూల ఆదర్శ దాంపత్యం!

భాస్కరమూర్తి మళ్ళీ రెట్టించాడు. అప్పటికీ కృష్ణమోహన్ పెదవి కదపక పోవటంతో భాస్కరమూర్తికి కొద్దిగా కోపం వచ్చింది. ఆఫీసులోను, అంతఃపురం (ఇల్లు)లోను అతనికి తనకన్న ఆత్మీయుడు, కావలసిన వాడు ఎవరూ లేరు. ప్రతి చిన్న విషయాన్ని అతను తనతో చర్చించిగాని నిర్ణయం తీసుకోడు. తమ ఇద్దరి మధ్య ఎలాంటి అరమరికలు లేవు. తనకు చెప్పటానికి సంకోచించవలసిన రహస్యం అతని కుందని తను అనుకోవటం లేదు.

''నేను వెళ్తున్నాను'' అన్నాడు భాస్కరమూర్తి.

''మూర్తీ...'' ఆవేదనగా పిలిచాడు కృష్ణమోహన్. ఆ గొంతులోని ఆర్తికి కదిలిపోయాడు భాస్కరమూర్తి.

''పద .... చెట్ల కింద కూచుని మాట్లాడుకుందాం'' అన్నారు కృష్ణమోహన్.

ఇద్దరు ఆఫీసు ఆవరణలో వున్న మామిడిచెట్ల నీడలో కూలబడ్డారు. లంచ్ టైం కావటంతో ఆఫీసు కొలీగ్స్ కాంటీన్‌కి, ఆఫీసుకి మధ్యలో తిరుగుతున్నారు. కొందరు అక్కడక్కడ నిల్చుని బాతాఖాని కొడుతూ ధూమపానం చేస్తున్నారు.

''నాకో సమస్య వచ్చింది'' నాంది పలికాడు కృష్ణమోహన్.

అతని ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు భాస్కరమూర్తి.

''నేనీ మధ్య సెక్స్ విషయంలో ఫెయిలవుతున్నాను...'' మెల్లగా చెప్పాడు కృష్ణమోహన్. నుదుట పట్టిన చిరుచెమటను కర్చీఫ్‌తో అద్దుకున్నా మళ్ళీ చెమట్లు పోస్తూనే ఉన్నాయి.

ఆశ్చర్యంగా చూశాడు భాస్కరమూర్తి.

''ఫెయిలంటే...!? కాస్త వివరంగా చెప్పు'' అన్నాడు భాస్కరమూర్తి. ఇలాంటి సున్నితమైన ఆంతరంగిక విషయంలో ఏది మాట్లాడినా అది ఇద్దరికీ ఇబ్బందిగానే ఉంటుంది. కాని, ఇలాంటి విషయాలు లోపల దాచుకుని కుమిలిపోయే కన్నా ఆత్మీయులకి చెప్పుకోవటం తప్పుకాదు.

''నా భార్యను పూర్తిగా సంతృప్తి పరచలేక పోతున్నాను'' అన్నాడు కృష్ణమోహన్.

''అని నువ్వనుకుంటే సరిపోయిందా?''

''ఇది కేవలం నిరాధారమైన విషయం మాత్రం కాదు. నాకు స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకో నా ప్రయత్నంలో సఫలం కాలేకపోతున్నాను'' దిగులుగా చెప్పాడు కృష్ణమోహన్.

''నేనోమాట చెపుతాను, వింటావా? స్త్రీ సుఖపడటానికి కొలమానమంటూ ఏమీలేదు. అది పూర్తిగా మనసుకు సంబంధించినది. ఇరవయ్యేళ్ళుగా సంసార జీవితం గడుపుతున్న నీకు నేను ప్రత్యేకంగా చెప్పాల్సిందేమీ లేదు. మా చెల్లాయి ఏ కోణం నుంచయినా అసంతృప్తిని వ్యక్తం చేయటం జరిగిందా? ఇలా అడుగుతున్నందుకు, కాస్త లోతుగా వెళ్తున్నందుకు ఏమీ అనుకోవద్దు.''

''నేనేమీ అనుకోను. నా సమస్యకు పరిష్కారం సూచించే నీ దగ్గర నాకు దాపరికమేమిటి? ఇప్పటికి నాలుగుసార్లు వరసగా నేను విఫలమైనా నా భార్య ఆ విషయాన్ని ఏమాత్రం ప్రస్తావించలేదు. దానికే మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు. పైగా, నేను మానసికంగా ఎందుకో బాధపడుతున్నానని, ఎందుకో చెప్పమని చాలాసార్లు అడిగింది. ఆమెక్కూడా చెప్పుకోలేకపోయాను... నేను... నేను నపుంసకుడినై పోయానేమోనని...''

''స్టాపిట్! అనవసరంగా గోరంతలు కొండంతలు చేసుకుని బాధపడుతున్నావు... ఇప్పుడు నీ వయసు నలభై మూడు - నాలుగు మధ్య వుంటుంది, అవునా?''

తలూపాడు కృష్ణమోహన్.

''నలభై దాటింతర్వాత శారీరకంగా మగాడి లైంగిక సామర్థ్యంలో ఖచ్చితంగా మార్పు వస్తుంది. ఇరవై - పాతిక సంవత్సరాల యువకుడిలో వుండే గట్టిదనం నలభై తర్వాత వుండదు. కొంత టైం తీసుకోవటం జరుగుతుంది. అంతమాత్రాన స్తంభనలు ఉండటం లేదని, నపుంసకత్వం వచ్చేసిందని అనుకోవటమేనా? ఫూలిష్‌నెస్!'' భాస్కరమూర్తి అతని అనుమానాన్ని కొట్టి పారేశాడు.

''కాని... కాని ఒక రోజు కాకున్నా మరో రోజైనా స్తంభన వుండాలిగా...!'' వరసగా నాలుగు రోజులు ఇదే పరిస్థితి...''

అందుక్కారణం నీ మనసు. మొదటి సారిగా విఫలం కాగానే నీలో ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ బయలుదేరింది. నేను నపుంసకుడినై పోయానేమోననే భయం నీ మనసులో తీవ్రతరమై అది నీ నరాల మీద ఒత్తిడి తెచ్చి వుంటుంది. అందుకనే ప్రతిసారి ఫెయిలయ్యావు. అంతేకాదు, భార్య ముందు అసమర్థుడిననిపించుకోవలసి వస్తుందనే గిల్టీ కాన్షస్‌నెస్ కూడా తోడయ్యింది. దాంతో ప్రతిసారి నీ ప్రయత్నం సఫలం కాకుండా పోయింది. కారణం - కేవలం నీ మనసే! ముందు మానసికంగా బాగా ప్రిపేరుకా!

ఇందులో నీకు పూర్తిగా సహకరించవలసిన వ్యక్తి నీ భార్య మాత్రమే! ఆమె నీ రోగానికి సరైన వైద్యం చెయ్యగల డాక్టరు. తొందరపడి, సెక్స్ స్పెషలిస్టుల మని చెప్పుకునే బోగస్ డాక్టర్ల దగ్గరకు పరుగెత్తావు కాదు. నాకు చెప్పి మంచి పని చేశావు...'' అన్నాడు భాస్కరమూర్తి.

కృష్ణమోన్ ముఖంలో కొత్త ఉత్సాహాన్ని, ఆసక్తిని స్పష్టంగా చూశాడు భాస్కరమూర్తి.

''ప్రొసీడ్ మైడియర్ ఫ్రెండ్! ముందు నీ మనసులో ఎలాంటి శంకలు లేకుండా చేసుకో. మా చెల్లెలతో నీ సమస్యని క్షుణ్ణంగా చర్చించు. ఆమె దగ్గర దాచుకునే రహస్యాలేముంటాయి నీకు? నీకు ధర్మార్థ కామాల్లో సహధర్మచారిణి. నీ కష్టంలోను, సుఖంలోను నీకు తోడునీడగా నిలిచేది నా భార్య! నీకు పూర్తి సహకారాన్నిచ్చి నీలో పూర్వపు శక్తి సామ ర్థ్యాల్ని పునః ప్రతిష్ఠించగల స్రష్ఠ నీ భార్య. విష్ యూ బెస్టాఫ్ లక్!'' చెప్పాడు భాస్కరమూర్తి నవ్వుతూ.

కృష్ణమోహన్ వదనంలో చిరునవ్వు చోటు చేసుకుంది.

''నీకు చాలా రుణపడి వుంటాను మూర్తీ! నాలో నూతనోత్తేజాన్ని కలిగించావు. నా మీద నాకు ఆత్మ విశ్వాసాన్ని పెంచావు. థాంక్యూ సో మచ్!''

''మనమధ్య కృతజ్ఞతలేమిటి? ముందు నువ్వు ఇన్‌ఫీరియార్టీ నుంచి బయటపడు. రేపు నీ 'మొదటి రాత్రి' అనుభవాలు చెప్పు'' భుజం తట్టి అన్నాడు భాస్కరమూర్తి.

''మొదటి రాత్రేమిటి?'' తెల్లమొహం వేశాడు కృష్ణమోహన్.

''ఈ రాత్రి నీకు మొదటి రాత్రి కన్నా విలువైనది. అందుకే అలా అన్నాను.''

భాస్కరమూర్తి మాటలకు మనస్ఫూర్తిగా నవ్వేశాడు కృష్ణమోహన్.

ooo

''ఇంత చిన్న విషయానికే మీరిలా మనోవ్యథతో క్రుంగిపోవాలా? నాతో చెప్పవచ్చును కదా!? మీ సహధర్మచారిణిని, మీ బాధను పంచుకోవటానికి అర్హురాల్ని కాదా!'' ప్రమీల మాటలకు ఏం చెప్పాలో అర్థం కాలేదు కృష్ణమోహన్‌కి.

''లేదు లేదు. నీతో చెప్పకూడదని కాదు. నాలో మొలకెత్తిన అనుమానం మహావృక్షమై, ఆ విష యాన్ని నీతో చెప్పనివ్వలేదు. నేను అసమర్థుడినై పోయానేమో అనే భావం నాలో బలంగా నాటుకు పోయింది'' కృష్ణమోహన్ ఆమె ముఖంలోకి సూటిగా చూడలేక ఎటో చూస్తూ అన్నాడు.

''చూడండి.. ఇరవయ్యేళ్ళు మీతో కాపురం చేశాను. ఓ భర్త భార్యకు సహజంగా ఇవ్వాల్సిన సుఖం కన్నా ఎక్కువే ఇచ్చారు నాకు. ముత్యాల్లాంటి ఇద్దరు బిడ్డలకు నన్ను తల్లిని చేశారు. ఇంతకన్నా ఏ భర్త మాత్రం చేసేదేముంది? ఇన్నేళ్ళ తర్వాత సహజంగానే సెక్స్‌పట్ల ఆసక్తి భార్యాభర్తల్లో తగ్గిపో తుంది, తగ్గిపోవాలి కూడా. ఎదిగొచ్చిన పిల్లలు పెళ్ళి ళ్ళు చేసుకుని పిల్లల్నికంటుంటే చూసి ఆనందిం చాల్సిన వయసుకు ఎదుగుతున్నాం. ఇన్నాళ్ళు మన సుఖం కోసం చూసుకున్నాం. ఇప్పుడు పిల్లల సుఖం చూసి ఆనందించుదాం...'' అన్నది ప్రమీల - భర్త జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి మృదువుగా దువ్వుతూ.

భార్య ఒడిలో తలపెట్టుకుని వున్న కృష్ణమోహన్ మనసు ఆమె మాటలకు పులకించిపోయింది. ఆమె ముఖంలోకి తృప్తిగా చూస్తూ ఆమె తలవంచి ఎర్రటి పెదాల్ని గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

మెల్లగా అతనిలో అగ్ని రగులుతోంది. లైటు తీసేసి భార్యను పొదివి పట్టుకుని పక్కమీద వాలాడు. క్షణక్షణానికి అతనిలో ఉత్తేజం కలుగుతోంది. ఆమె భర్త చేష్టలకు ప్రతిస్పందిస్తూ అతనికి పూర్తి సహ కారాన్ని ఇవ్వటమే గాక అతను పూర్థి స్థాయికి రావ టానికి తను కూడా కృషి చేస్తోంది.

క్షణక్షణానికి కృష్ణమోహన్ ఉత్తేజితుడవుతు న్నాడు. ఇంత వరకు అతని మనసు నావహించిన సందేహ పొరలు తొలగిపోతున్నాయి. అతనిలో నూతన యవ్వనం ఉరకలు వేస్తోంది. ప్రమీల అతని చర్యలను మరింత ప్రోత్సహిస్తూ అతనిలోని న్యూనతా భావం తొలగించటానికి శారీరకంగా అతన్ని పురి గొల్పుతోంది.

కృష్ణమోహన్ అంతకంతకు పుంజుకుంటున్నా డు. తమ శరీరాల మధ్య గాలి కూడా చొరకుండా గాఢంగా ఆమెను తన శరీరానికి కదుముకున్నాడు. ఉరకలు వేసే ఉత్సాహంతో తను ఉత్తేజపడుతూ, ఆమెను ఉత్తేజపరిచాడు. పూర్తి స్థాయికి ఎదిగాడు.

అయిదు నిమిషాల పాటు ప్రత్యర్థితో రణరంగం లో పోరాడినట్టుగా భార్యతో మంచం మీద తలపడి పోరాడాడు.

''అబ్బ మరీ అంత వేగాన్ని తట్టుకోలేను. ఈ రోజు ఏమయింది మీకు? ఇంత రెచ్చిపోతు న్నారు!?'' అంటోంది ప్రమీల.

ఆ కాంప్లిమెంట్ చాలు మగాడికి.

కృష్ణమోహన్‌లోని మగాడు అసలుసిసలైన మగా డినని నిరూపించుకుని, అలసి సొలసి పోయా డు.

ప్రమీల పైట కొంగుతో భర్త శరీరం మీద ముత్యా ల్లా మెరుస్తున్న చెమట బిందువుల్ని అలవోకగా అద్దుతూ, ''అబ్బ మరీ కొంటె వారయి పోతున్నారు. మన మొదటి రాత్రిని గుర్తుకు తెచ్చారు'' అన్నది.

ఆమె కళ్ళల్లో వెలిగిపోతున్న సంతృప్తిని స్పష్టంగా గుర్తించాడు కృష్ణమోహన్.

ఈ వెలుగునే తను కోరుకున్నది! తనిప్పుడు పూర్తి విశ్వాసంతో గర్వంగా చెప్పుకోగలడు - భర్తగా తన భార్యకు పూర్తి న్యాయం చేయగలిగానని!

కృష్ణమోహన్ మనసులో భాస్కరమూర్తి మెది లాడు.

''థాంక్స్ ఎలాట్ మైడియర్ ఫ్రెండ్!'' అను కున్నాడు.

## సిమ్రాన్ ముక్కోణపు ప్రేమ

ప్రేమ కథలంటే నాకెంతో ఇష్టం. ఆ కథల్లో అయితే భిన్న మనస్తత్వాలని చూపడానికి కుదుర్తుంది - అంటోంది సిమ్రాన్. ప్రస్తుతం తాను 'జోడి', 'ట్రైమ్' అనే చిత్రాల్లో నటిస్తోంది. 'జోడి' ఒక పవిత్ర ప్రేమకథ అని చెబుతోంది ఎవరైనా అడిగితే. అదే 'ట్రైమ్' అయితే ముక్కోణపు ప్రేమట. ఇటీజ్ ఎ డిఫరెంట్- అనికూడా అంటోంది. 'దీంట్లో దూకుడు ప్రేమ వుండదు. పైగా సమగ్ర వ్యక్తిత్వం ఉండే ప్రేమ' అని ఈ సినిమా గురించి ప్రచారం చేస్తోంది. ఈ రెండూ సిమ్రాన్‌కు తెగ నచ్చిన పాత్రలట. అయితే ఇక మనం చూడాల్సింది - సిమ్రాన్ ప్రేమకథలే. లెటజ్ వెయిట్ అండ్ సీ!

